రామాలయంలో కుడారై ఉత్సవం

కుడారై ఉత్సవంలో భక్తులు

భద్రాచలం, జనవరి 11: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా శనివారం కుడారై వేడుకను అర్చకులు నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాల్లో 27వ రోజున కుడారై నిర్వహించడం ఆనవాయితీ. శ్రీరంగనాథునికి, గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రసాదాన్ని నివేదన చేశారు. ఈ కుడారై ఉత్సవాన్ని భక్తులు పెద్ద సంఖ్యలో వీక్షించారు. ఆలయ స్థలశాయి స్నానాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణ తులసి పూజలు

భద్రాచలం, జనవరి 11: భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయంలో ఉత్సవ మూర్తులకు అర్చకులు శనివారం స్వర్ణ తులసి పూజలు చేశారు. బేడా మండపంలో కల్యాణ మూర్తులకు నిత్య కల్యాణం నిర్వహించారు. కల్యాణ దాతలకు ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు. ఆదివారం కృతిక దీపోత్సవం సందర్భంగా నిత్య కల్యాణం ఉండదని ఆలయ ఈవో రమాదేవి తెలిపారు.

కార్మికులపై కక్ష సాధింపు చర్యలు!

ఏరియా జీఎం కార్యాలయం

రామవరం, జనవరి 11 : సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని అధికారులు కార్మికులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. శుక్రవారం 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో 'కార్మికుల క్లబ్‌పై శీతకన్ను' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. అధికారుల క్లబ్, కార్మికుల క్లబ్‌ను పోలుస్తూ వచ్చిన ఈ కథనాన్ని చూసిన అధికారులు అభిప్రాయాలు తెలిపిన టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ మెంబర్ రాసూరి శంకర్, నిమ్మల రాజేశ్వరరావుపై కక్ష కట్టారు. రాజేశ్వరరావు అనారోగ్య కారణంతో డిప్యుటేషన్‌పై సివిల్ విభాగంలో పనిచేస్తున్నారు. అతడి డిప్యుటేషన్ నోట్‌పై సంతకం చేయాల్సిన కాగితాన్ని పక్కకు పెట్టినట్లు తెలుస్తోంది. ఈ విషయమై ఏరియా పర్సనల్ మేనేజర్ శివకేశవును వివరణ కోరగా ఖాళీ లేకపోవడం వల్లనే పక్కకు పెట్టామని చెప్పారు. ఖాళీ లేనప్పుడు నోట్ అప్రూవల్ ఏ విధంగా చేశారో అధికారులకే తెలియాలి మరి. ఇది కక్ష సాధింపు చర్యనే అని కార్మికులు వాపోతున్నారు.

సురేశ్‌రెడ్డికి సన్మానం

నల్లా సురేశ్‌రెడ్డిని సన్మానిస్తున్న అభిమానులు

పాల్వంచ, జనవరి 11 : బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ కమిటీ ఆఫ్ ఇండియా వారు అందజేసిన అబ్దుల్‌కలాం జాతీయ అవార్డుకు ఎంపికైన పాల్వంచ వాసి సురేశ్‌రెడ్డిని శనివారం ఘనంగా సన్మానించారు. ఎనిమిదేళ్లుగా ఫౌండేషన్ ద్వారా ఆయన అందిస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పాల్వంచలో శనివారం నాయకులు, పలువురు ప్రముఖులు, అభిమానులు సురేశ్‌రెడ్డిని సత్కరించి ఆయన సేవలను కొనియాడారు.

వలస ఆదివాసీలకు దుప్పట్లు పంపిణీ

పినపాక, జనవరి 11: మండలంలోని అమరవరం పంచాయతీ తిర్లాపురం వలస ఆదివాసీలకు దుప్పట్లను మహర్షి స్వచ్ఛంద సేవాసంస్థ శనివారం ఈబయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రాజ్‌కుమార్ ద్వారా అందజేసింది. ఈ దుప్పట్లను బీటీపీఎస్ ముస్లిం ఉద్యోగులు సమకూర్చారు. సంస్థ అధ్యక్షుడు తోలెం శ్రీనివాస్, బీటీపీఎస్ ఉద్యోగి ఎండీ షంషుద్దీన్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల 3కే రన్

3కే రన్‌లో పూర్వ విద్యార్థులు

పినపాక, జనవరి 11: మండలంలోని ఏడూళ్ళబయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్థాపించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రస్తుత–పూర్వ విద్యార్థులు శనివారం ఈబయ్యారం క్రాస్ రోడ్ నుంచి పాఠశాల వరకు 3కే రన్ నిర్వహించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్ ఆవిష్కరించిన యాకుబ్ షావలి

ఇల్లెందు, జనవరి 11: తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్(టీయూసీఐ) రాష్ట్ర 2వ మహాసభ ప్రచార పోస్టర్‌ను జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి శనివారం స్థానిక ఎల్లన్న భవనంలో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 19న మహబూబాబాద్‌లోని పేరాల కట్టయ్య భవన్‌లో మహాసభ జరుగుతుందన అన్నారు. దీనిని మున్సిపల్ వర్కర్స్ జయప్రదం చేయాలని కోరారు. నాయకులు చెడుపాక కుమార్, బోయపోతుల వెంకన్న, మహేష్, సంపత్, రాజేష్, జలంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

గిరిజన గ్రామాల అభివృద్ధే లక్ష్యం



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

దమ్మపేట, జనవరి 11: గిరిజన గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని గిరిజన గ్రామాలైన పూసుకుంటలో, కట్కూరులో శనివాం ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కలెక్టర్ జితేష్ వి పాటిల్‌తో కలిసి పర్యటించారు. మూడు హైలెవల్ బ్రిడ్జిలకు, రహదారులకు శంకుస్థాపన చేశారు. పూసుకుంటలో రైతులకు పామాయిల్ మొక్కలను అందించి, వారితో కలిసి వాటిని నాటారు. విద్యార్థులకు దుస్తులు, విద్యాసామగ్రి, బూట్లు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. రాబోయే కాలంలో గిరిజన గ్రామాలను మరింతగా అభివృద్ధి చేస్తామన్నారు. ఐటీడీఏ పీవో రాహుల్, రాష్ట్ర పామాయిల్ రైతు సంఘం అధ్యక్షుడు ఆలపాటి రాంచంద్రప్రసాద్, ఏఎంసీ చైర్‌పర్సన్ వాసం రాణి తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలి
– మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

అధికారుల సమీక్షలో పాల్గొన్న మంత్రి పొంగులేటి, ఎంపీ రామసహాయం, ఎమ్మెల్యేలు పాయం, కోరం, జారే, కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 11 (నమస్తే తెలంగాణ) : భూ సమస్యల పరిష్కారానికి అధికారులు క్షేత్రస్థాయిలో పని చేయాలని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం భద్రాద్రి జిల్లాలో పర్యటించిన ఆయన ఎంపీ రఘురాంరెడ్డితో కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసమస్యల పరిష్కారం కోసం భూసర్వే చేపట్టాలన్నారు. పాల్వంచ, కొత్తగూడెం డివిజన్‌లలో ఈ సమస్య ఎక్కువగా ఉందన్నారు. దీనికి త్వరలో పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రతి అధికారి క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. ఈ సమీక్షలో ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, జారె ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, కలెక్టర్ జితేశ్ వీ పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, సర్వే అధికారులు, ఆర్‌డీవో మధు, నాయకులు నాగసీతారాములు పాల్గొన్నారు.

ధరావత్ సాంక్రియకు నివాళి

కారేపల్లి, జనవరి 11: మండలంలోని పాటిమీదగుంపు గ్రామానికి చెందిన సీపీఎం నాయకుడు ధరావత్ సాంక్రియ సంస్మరణ సభ శనివారం నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ మండలంలోని చీమలపాడు ప్రాంతంలో సీపీఎం అభివృద్ధికి పాటుపడిన చురుకైన కార్యకర్త సాంక్రియ అని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, ధనమ్మ, పుల్లయ్య, ఎరిపోతుల భద్రయ్య, గిరిజన సంఘం మండల అధ్యక్షుడు అజ్మీరా శోభన్‌నాయక్, వీరసామ్మట, ధరావత్ సైదులునాయక్, ధరావత్ బుజ్జి, సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కిష్టారం ఓసీ మేనేజర్

సత్తుపల్లిటౌన్, జనవరి 11: మండలంలోని కిష్టారం ఓసీలో సింగరేణి క్యాలెండర్‌ను ఓసీ మేనేజర్ రామకృష్ణ శనివారం ఆవిష్కరించారు. ఈ సంవత్సరం ప్రతి ఒక్కరికి మంచి జరగాలని ఆకాంక్షించారు. ఉద్యోగులు సంస్థ అభివృద్ధికి తమవంతు కృషి అందిస్తూ రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఇంజినీర్ మాధవరావు, కిశోర్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జారే

దమ్మపేట, జనవరి 11: ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్‌ను మండలంలోని గండుగులపల్లిలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శనివారం ఆవిష్కరించారు. ఫెడరేషన్ గౌరవ సలహాదారు మెచ్చు వెంకటేశ్వర్లు, రాష్ట్ర అధ్యక్షుడు కుర్సం రామారావు, కార్యదర్శి సోయం శ్రీనివాసరావు, నాయకులు పద్దం వెంకటేశ్వరరావు, రమేష్, నారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మణుగూరు, జనవరి 11: మణుగూరు గుట్ట మల్లారంలో బీసీ సంక్షేమ సంఘం కల్యాణ మంటపానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం శంకుస్థాపన చేశారు. సంఘం క్యాలెండర్ ఆవిష్కరించారు. తహసీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సంఘం అధ్యక్షుడు ఓనం కృష్ణమోహన్, కార్యదర్శి గాండ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కారుణ్య నియామకాలకు ఇంటర్వ్యూ

ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న అధికారులు

ఇల్లెందు రూరల్, జనవరి 11: సింగరేణి కారుణ్య ఉద్యోగ నియామక దరఖాస్తుదారులను శనివారం జీఎం కార్యాలయంలో డీజీఎం (పర్సనల్) జీవీ మోహన్‌రావు ఇంటర్వ్యూ నిర్వహించారు. వైద్య పరీక్షల అనంతరం నియామక ఉత్తర్వులు అందజేస్తామన్నారు. దరఖాస్తుదారుల కుటుంబీకులు హాజరయ్యారు. కేవోసీ పీవో గోవిందరావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సాయి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాగా స్కూల్‌లో సంక్రాంతి సంబురాలు

కొత్తగూడెం ఎడ్యుకేషన్ : సంక్రాంతి సంబురాల్లో మహిళలు

పాల్వంచ : సంక్రాంతి సంబురాల దృశ్యాలు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 11 : స్థానిక మేదరబస్తీలోని శ్రీరాగా స్కూల్‌లో సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ ఆవరణలో పూలదండలు పచ్చని తోరణాలు, బెలూన్లు, పతంగులతో అలంకరించారు. ప్లే స్కూల్ పిల్లల ఫ్యాన్సీ డ్రెస్సులు అలరించాయి. పిల్లలకు ముగ్గులు, మెహందీ, కైట్స్ పోటీలు నిర్వహించారు. లక్ష్మీదేవిపల్లి ఉప సర్పంచ్ లగడపాటి రమేష్‌చంద్, 20వ వార్డు కౌన్సిలర్ పూర్ణ, స్టేట్ కరాటే అసోసియేషన్ ప్రెసిడెంట్ ఇనిగాల మొగిలి, రైల్వే డిపార్ట్‌మెంట్ నుంచి మురళి, సుదర్శన్‌లు విచ్చేసి పిల్లలకు పండుగ విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ మల్లారపు వరప్రసాద్, కవిత, ఉపాధ్యాయులు సంధ్య, కౌశర్, సర్వేశ్వరరావు, రాంసింగ్, గాయత్రి, నాగమణి, జ్యోతి, అనూష పాల్గొన్నారు.

కేఎల్ఆర్‌లో సంక్రాంతి సంబురాలు

పాల్వంచ, జనవరి 11 : పాల్వంచ పట్టణంలోని కేఎల్ఆర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో శనివారం సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించారు. కాలేజీ చైర్‌పర్సన్ నాగమణి, డైరెక్టర్ సిద్దార్థరెడ్డి, సింధురెడ్డి, కాశీ విశ్వనాథం, మురళీప్రసాద్, ఏఎల్ఆర్ విద్యాసంస్థల ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

పోలీసుల విధులను ఆటంకపరిచిన వ్యక్తిపై కేసు

మణుగూరు, జనవరి 11: పోలీసుల విధులను ఆటంకపరిచిన వారిపై కేసు నమోదైంది. సీఐ సతీష్‌కుమార్ తెలిపిన వివరాలు.. తన తండ్రి ఖాతా నుంచి ఆయనకు తెలియకుండా రూ.11 లక్షలను తమ బంధువులు తీసుకున్నారని ఆరోపిస్తూ ఓ మహిళ ఫిర్యాదు చేసింది. పోలీస్ స్టేషన్‌లో ఎందుకు ఫిర్యాదు చేశావంటూ ఆమెపై సమీప బంధువులైన కల్యాణ్‌కుమార్, కొర్లపాటి అలేఖ్య, కొర్లపాటి రాజకుమార్ కలిసి దాడి చేశారు. తనను ఈ ముగ్గురూ కొట్టారంటూ ఆమె పోలీసులను ఆశ్రయించింది. వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడైన కల్యాణ్‌కుమార్, శనివారం మద్యం మత్తులో పోలీస్ స్టేషన్‌కు వచ్చి, అక్కడి సిబ్బందిని బెదిరించడంతోపాటు విధుల నిర్వహణను ఆటంకపరిచాడు. అతడిపై మరో కేసు నమోదైంది.

రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

కారేపల్లి, జనవరి 11: కారేపల్లి పోలీసుల ఆధ్వర్యంలో ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. శనివారం రోడ్డు ప్రమాదాల నివారణ కోసం గ్రామకూడళ్లలో సూచికలను ఏర్పాటు చేశారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఎస్సై ఎన్.రాజారాం ఆధ్వర్యంలో పోలీసులు ప్రమాదం జరిగిన వెంటనే బాధితులకు చేయాల్సిన ప్రథమ చికిత్సపై డెమో ప్రదర్శించారు. మండలంలోని రోడ్ల మూలమలుపులు, డివైడర్ల వద్ద రేడియం స్టిక్కర్లను అంటిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటివి ప్రమాదాలకు మూలమన్నారు. ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాల వార్షికోత్సవం

వైరాటౌన్, జనవరి 11: స్థానిక న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాలలో 9వ వార్షికోత్సవాన్ని శనివారం నిర్వహించారు. తొలుత కాళోజి అవార్డు గ్రహీత, సాహితీవేత్త, కవి, విమర్శకులు, రావులపాటి సీతారాం, వైరా ఏసీపీ రెహమాన్ జ్యోతి ప్రజ్వాలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణానికి దూరంగా కాలుష్య రహితంగా ఆహ్లాదకరమైన, విశాలమైన ప్రాంగణ వాతావరణంలో రూపుదిద్దుకుంటుందన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమేష్‌రావు, డైరెక్టర్‌లు కాపా మురళీకృష్ణ, కుర్రా సుమన్, లగడపాటి ప్రభాకర్, ప్రిన్సిపాల్ షాజీమ్యాథ్యూ, ఏవో నర్సింహారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

క్రాంతి జూనియర్ కళాశాలలో స్వామి వివేకానంద జయంతి

వైరాటౌన్, జనవరి 11: స్థానిక ఠాగూర్ విద్యాసంస్థలైన క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని నిర్వహించారు. తొలుత వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంయోగిత, ఎన్ఎస్ఎస్ పీవో లింగారావు, ప్రిన్సిపాల్ కృష్ణారావు, అధ్యాపకులు వేణు, మజీద్, చైతన్యలత, విద్యార్థులు

అప్పారావుకు నివాళి అర్పించిన నాయకులు

మధిర, జనవరి 11: పట్టణంలోని సుశీల విద్యాసంస్థల అధినేత కరివేద వెంకటేశ్వరరావు తండ్రి కరివేద అప్పారావు ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌రావు, మాజీఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, మాజీరాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమలరాజు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

కలెక్టరేట్‌లో వడ్డే ఓబన్న జయంతి

నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్, సంఘం నాయకులు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 11 : కలెక్టరేట్‌లో శనివారం వడ్డే ఓబన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓబన్న చరిత్ర భావితరాల వారికి ఆదర్శమని అన్నారు. కార్యక్రమంలో ఎస్సీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఇందిర, కలెక్టరేట్ ఏవో రమాదేవి, బీసీ సంఘం నాయకులు గుర్రం శ్రీనివాసరావు, ముద్దంగుల శేఖర్, ఒర్సు సైదులు, చల్లా శివ, పల్లపు వెంకటేశ్వర్లు, తేపల్ల దుర్గారావు, కొదుమూరి సత్యనారాయణ, కురిమెళ్ల శంకర్ పాల్గొన్నారు.

ఓబన్నకు నివాళి

భద్రాచలం, జనవరి 11: స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డెర ఓబన్న 207వ జయంతి వేడుక శనివారం స్థానిక ఐటీడీఏ రోడ్‌లో భద్రాచలం వడ్డెర కార్మిక సంఘం నిర్వహించింది. చిత్రపటానికి బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రావులపల్లి రాంప్రసాద్ పూలమాల వేసి నివాళి అర్పించారు. నాయకులు ఆకోజు సునీల్‌కుమార్, అయినాల రామకృష్ణ, బద్ది బాబి, గుంజా చెన్నకేశవ, గుంజా లక్ష్మణ్‌బాబు, సాయి తదితరులు పాల్గొన్నారు.

కుమ్రం భీం విద్యాలయ వార్షికోత్సవం

చర్ల, జనవరి 11: చర్ల వనవాసీ కల్యాణ పరిషత్ నిర్వహిస్తున్న కుమ్రం భీం విద్యాలయం 12వ వార్షికోత్సవం శనివారం జరిగింది. సీనియర్ జర్నలిస్ట్ రాకా సుధాకర్, ఎస్సై నర్సిరెడ్డి, ట్రైనీ ఎస్సై విజయసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహ్మద్ నగర్‌లో క్రికెట్ పోటీలు

చండ్రుగొండ, జనవరి 11: మండలంలోని తిప్పనపల్లి పంచాయతీ మహ్మద్ నగర్ గ్రామంలో శనివారం సంక్రాంతి క్రీడాపోటీలు ప్రారంభమయ్యాయి. ఇవి రెండు రోజులపాటు కొనసాగుతాయి.

బ్రెయిన్ స్ట్రోక్ బాధితురాలికి సాయం

భద్రాచలం, జనవరి 11: భద్రాచలానికి చెందిన హోంగార్డ్ ఎం.సత్యనారాయణ సతీమణి రమ.. బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధపడుతున్నారు. ఆమె వైద్య ఖర్చులకు రూ.10వేలకు చెక్కును వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజుకు పంపారు. ఆయన దీనిని ఆమె భర్త (హోంగార్డ్) సత్యనారాయణకు భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్‌కుమార్ సింగ్ ద్వారా శనివారం అందించారు. ఫౌండేషన్ సభ్యులు పివి.సత్యనారాయణ, ఎస్‌కె.షరీఫ్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

బూర్గంపహాడ్, జనవరి 11: మండలంలోని ఉప్పుసాక పంచాయతీ రాజీవ్‌నగర్ కాలనీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు సీపీఐ మండల కార్యదర్శి మువ్వా వెంకటేశ్వర్లు(లడ్డా) ఆధ్వర్యంలో గ్రామస్తులు శనివారం మణుగూరులోని క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు. నాయకుడు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

యువకుడి దుర్మరణం

బోడ శ్రీనివాస్ (ఫైల్)

టేకులపల్లి, జనవరి 11: మండలానికి చెందిన ఓ యువకుడు.. ఖమ్మంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. బేతంపూడి పంచాయతీ వెంకిట్యా తండాకు చెందిన బోడ శ్రీనివాస్(22), టేకులపల్లికి చెందిన తన బంధువువైన యువతి బి.మేఘలతను శనివారం సూర్యాపేట నుంచి మోటర్ సైకిల్‌పై తీసుకొస్తున్నాడు. మార్గమధ్యంలోగల ఖమ్మంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీనివాస్ అక్కడికక్కడే మృతిచెందాడు. మేఘలతకు తీవ్ర గాయాలయ్యాయి. కొత్తగూడెం పాలిటెక్నిక్ కాలేజీలో శ్రీనివాస్ డిపొమా చదువుతున్నాడు.

కారు దగ్ధం

దగ్ధమైన కారు

బూర్గంపహాడ్, జనవరి 11: మండలంలోని పినపాక పట్టీనగర్‌లో శుక్రవారం రాత్రి షార్ట్ సర్క్యూట్‌తో కారు దగ్ధమైంది. మండలంలోని మోరంపల్లి బంజర్ గ్రామస్తుడు మూల వెంకటరమణారెడ్డి, తన కారులో శుక్రవారం రాత్రి పాత పినపాక వెళ్లారు. దానిని ఒకచోట పార్క్ చేశారు. కొద్దిసేపటి తర్వాత అది, షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమైంది. ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు.

క్షతగాత్రుడు మృతి

అశ్వారావుపేట, జనవరి 11: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ వ్యక్తి ఆస్పత్రిలో మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లా చింతలపూడి మండలం చింతంపల్లి గ్రామస్తుడైన గొర్రెల కాపరి నాగ నరసింహారావు(46), కొద్ది రోజుల క్రితం అశ్వారావుపేట మండలం గుమ్మడవల్లి గ్రామానికి గొర్రెలను తీసుకొచ్చాడు. స్వగ్రామం వెళ్లేందుకని గత శుక్రవారం బస్ షెల్టర్ వద్దకు నడుచుకుంటూ వస్తుండగా, సాయిల సుబ్బారావుకు చెందిన కారు ఢీకొంది. తీవ్రంగా గాయపడ్డ నరసింహారావు.. విజయవాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ఆయన భార్య విజయ ఫిర్యాదుతో కేసు నమోదైంది. దీనిని ఎస్సై యయాతి రాజు దర్యాప్తు చేస్తున్నారు.

క్షయ వ్యాధిపై అవగాహన

ఇల్లెందు రూరల్, జనవరి 11: క్షయ వ్యాధిపై ఇల్లెందులో శనివారం అవగాహన సదస్సును రొంపేడు పీహెచ్‌సీ డాక్టర్ మురళీకృష్ణ నిర్వహించారు. అనుమానితుల నుంచి శాంపిల్స్‌ను సేకరించారు. క్షయ లక్షణాలను వివరించారు. డాక్టర్ కవిత తదితరులు పాల్గొన్నారు.

అమర్‌సింగ్‌కు నివాళి

కారేపల్లి, జనవరి 11: మండలంలోని దుబ్బతండా మాజీ సర్పంచ్ బాణోత్ భద్రి భర్త అమర్‌సింగ్ సంస్మరణ సభ శనివారం కారేపల్లిలో నిర్వహించారు. తొలుత డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్యీ పోట్ల నాగేశ్వరరావు అమర్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో కారేపల్లి, కామేపల్లి సొసైటీ చైర్మన్లు దుగ్గినేని శ్రీనివాసరావు, వీరభద్రం, కార్యక్రమంలో నాయకులు మాలోత్ విఘ్నేష్, పగడాల మంజుల, బాణోత్ రాంమూర్తి, గుగులోత్ శ్రీను, ఇమ్మడి తిరుపతిరావు, ధారావత్ భద్రునాయక్, గడ్డం వెంకటేశ్వర్లు, బాణోత్ రుప్లానాయక్, బాణోత్ దేవ్లానాయక్, పెద్దబోయిన ఉమాశంకర్, ఎండీ.యాకుబ్‌అలీ పాల్గొన్నారు.

మరియమ్మకు పలువురి నివాళి

కొణిజర్ల, జనవరి 11: కొణిజర్ల గ్రామానికి చెందిన జిల్లా ఎస్సీసెల్ నాయకుడు కొనకంచి శాంతకుమారి మాతృమూర్తి మరియమ్మ శనివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వడ్డే నారాయణరావులు మరియమ్మ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించి చారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాప, సానుభూతిని వ్యక్తం చేశారు.